TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 278 | బుధవారం 05 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6/-

# అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకు

### తీన్మార్ మల్లన్న పరిధి దాటి మాట్లాడితే క్రమ శిక్షణ చర్యలు ఉంటాయి

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**జనం వెలుగు, హైదరాబాద్ ఫిబ్రవరి 4:–** అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అసంబలి మెడియా పాయింట్ లో మాట్లాడుతూ కీలక సమావేశాలకు అసెంబ్లీకి రాకపోతే కేసిఆర్ కు ప్రతిపక్ష నేత హోదా ఎందుకు?– మండలి కౌన్సిల్ నుంచి బిఆర్ఎస్ నేతల వాకౌట్ తో బీసీల పట్ల చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు. బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం – బీసీ కులగణనతో రాహుల్ గాంధీ ఆశయం నెరవేరింది– దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసిందన్నారు. తెలంగాణ చరిత్రలో సరికొత్త అధ్యాయం కుల గణన సర్వేఅని తెలంగాణలో బీసీలు 50 శాతం పైగా ఉన్నారని కుల సర్వేతో వెలుగులోకి వచ్చిందన్నారుబిఆర్ఎస్ పార్టీకి బీసీని పార్టీ అధ్యక్షుడిగా నియమించే సత్తా ఉందా?– బీసీ కుల గణన పై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను పార్టీ పరిశీలిస్తుంది– తీన్మార్ మల్లన్న పరిధి దాటి మాట్లాడితే క్రమ శిక్షణ చర్యలు ఉంటాయి– కాంగ్రెస్ పార్టీ మాటకి కట్టుబడి కుల గణన సర్వేను పూర్తి చేసింది– బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. స్థానిక, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు– బిఆర్ఎస్ పార్టీలో కేటీఆర్– కవిత– హరీష్ మధ్య వార్ పీక్స్ కి చేరింది– బిఆర్ఎస్ లో మూడు ముక్కలాట నడుస్తోంది– సోషల్ మీడియాలో కేటీఆర్ – కవిత అనుచరుల సోషల్ వార్ నడుస్తోంది– కులగణన పై శాసనమండలిలో జరిగే చర్చలో కవిత మాట్లాడకుండా కేటీఆర్ పకడ్బందీ స్కెచ్ వేశాడని, కుల గణన పై హరీష్ రావు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. – బీజేపీ కి బీసీల పట్ల చిత్త శుద్ధి ఉంటే దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలి– దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసింది– తెలంగాణ ప్రభుత్వం సంకల్ప బలంతో కులగణన సర్వేను పూర్తి చేసిందని,– కుల సర్వేలో పాల్గొన్న అధికారులకు, ప్రభుత్వ యంత్రాంగానికి, సబ్ కమిటీకి, కాంగ్రెస్ శ్రేణులకు హృదయపూర్వక అభినందనలు తె లిపారు. కుల నివేదిక అంశాలను కులంకూషంగా చర్చించి క్యాబినేట్ సబ్ కమిట్ నిర్ణయం తీసుకుంటుంది – కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం – తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతంగా ఉన్నట్లు సర్వేలో తేలింది– ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టే కులగణన సర్వే చేశాం– కుల సర్వేలో అనుమానాలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

## సబ్జెక్టు, నోట్స్ సిద్ధం చేయలేదని శాసన సభను వాయిదా వేయడం హాస్యాస్పదం:హరీశ్‌రావు



**జనం వెలుగు, హైదరాబాద్ ఫిబ్రవరి 4:–** సబ్జెక్టు, నోట్స్ సిద్ధం చేయలేదని శాసన సభను వాయిదా వేయడం హాస్యాస్పదమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో స్పందిస్తూ అసెంబ్లీని వాయిదా వేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా వేయటం ఏంటి? అని ప్రశ్నించారు. కేబినెట్ సమావేశం ఇంకా కొనసాగుతోందని సబ్జెక్టు, నోట్స్ సిద్ధం చేయలేదని సభను వాయిదా వేయడం హాస్యాస్పదని నాడు ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా లేరని.. నేడు పాలక పక్షంలో ఉన్నా సిద్ధంగా లేరని హరీశ్‌రావు సెటైర్ వేశారు. కాగా, మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం సభ వ్యవహారాల శాఖ మంత్రి కోరిక మేరకు స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.

## సంక్రాంతికి వస్తామన్నారు... ఉగాదికైనా...

### అధినేతల మౌనం వెనుక వ్యూహం...



**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 4:–** ఆ ఇద్దరూ పార్టీల అధ్యక్షులు. అంతేకాదు మాజీ సీఎంలు కూడ. తమ పార్టీలకు పునర్వైభవం తీసుకురావాలన్న ఆకాంక్ష ఇద్దరిదీ. మొన్నటి వరకు ఇద్దరూ మా అడుగులు.. ఇక ముందుకు వేస్తున్నాం అంటూ ప్రచారం సాగించారు. క్యాడర్ కూడ అయితే ఓకే అనే రేంజ్ లో రెడీ అయ్యారు. చివరకు ఆ చల్లని కాలం ముగిసింది. వారేమో క్యాడర్ లోకి రాలేదు. అసలు తమ పార్టీ అధినాయకుల మనసులో ఏముందో తెలుసుకొనే ప్రయత్నాల్లో ఆ రెండు పార్టీల నాయకులు తలమునకలు అవుతున్నారట. ఇంతకు ఆ ఇద్దరు నేతలెవరంటే.. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్. అధికారంలో ఉన్నన్ని రోజులు భాయ్.. భాయ్ మాదిరిగానే ఉన్నారు. ఏపీలో ఎన్నికలు జరిగిన సమయంలో అయితే రానున్నది జగన్ రాజ్యమేనంటూ మాజీ సీఎం కేసీఆర్ జోస్యం కూడ చెప్పారు. అయితే ఫలితం తారుమారైంది. తెలంగాణ లో కేసీఆర్ మాజీ అయ్యారు. ఏపీలో జగన్ కూడ మాజీ అయ్యారు. ఇద్దరికీ ఎన్నికలు కోలుకోలేని దెబ్బతీశాయని ఎన్నికల ఫలితాలను బట్టి చెప్పవచ్చు. తెలంగాణలో అయితే ఎంపీ ఎన్నికల్లో ఏమాత్రం హవా చూపించలేదు బీ ఆర్ఎస్. ఇలా వీరిద్దరూ పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు సమాయత్తమయ్యారు.సంక్రాంతి ముందు వరకు ఇద్దరిదీ ఒకటే మాట. ఒకటే బాటలా టాక్ నడిచింది. జనవరి నెలాఖరున జనంలోకి వస్తున్నామని ఇద్దరూ ప్రకటించారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ ఒకేసారి జనంలోకి వస్తారని ఆయా పార్టీల క్యాడర్ కూడ భావించారు. కానీ చివరకు డ్యామిట్ కథ అడ్డం తిరిగిందనే తరహాలో.. ఇద్దరూ బయటకు రాలేదు. అంతలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రెండు రాష్ట్రాలలో కోడ్ అమల్లోకి వచ్చింది.ఇప్పటికే జనంలోకి వచ్చి పర్యటన సాగించి ఉంటే దాని ఫలితం వేరేలా ఉండేదని, ఇప్పుడు వచ్చినా ఎన్నికల హంగామా కిందికే పోతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ఏపీలో వైసీపీ పరిస్థితి అయితే పెద్ద క్యాడర్ నాయకులు గుడ్ బై చెప్పడంతో క్యాడర్ చిన్నబుచ్చుకున్నారట. ఏకంగా విజయసాయి రెడ్డి రాజీనామా చేయడంతో పార్టీలో కాస్త సైలెంట్ వార్ జరుగుతుందా అనే ప్రశ్నలను క్యాడర్ లేవనెత్తుతున్నట్లు సమాచారం. అలాగే తెలంగాణలో కేసిఆర్ అయితే ఇటీవల సమావేశం నిర్వహించి వస్తున్నా అంటూ మరోమారు తన వాణి వినిపించారు.అదే తీరులో విదేశీ పర్యటన ముగించుకున్న జగన్ కూడ కేసీఆర్ రూట్ లోనే వస్తున్నా అంటూ ప్రకటిస్తారన్న ప్రచారం సాగుతోంది. అసలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీల ప్రభావం కనుమరుగైతే, ప్రజల్లో పార్టీల స్థితిగతులపై ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే క్యాడర్ చేజారి పోతున్న వేళ, వీరు వేసే ప్లాన్స్ ఎవరికీ అంతుబట్టడం లేదట. మరి ఈ ఇద్దరు మాజీ సీఎంలు తమ పార్టీ క్యాడర్ కి భరోసా కల్పించేందుకు, కాపాడుకొనేందుకు ఏ రూట్ లో వెళ్తారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.


# మనోహరాబాద్ లో డ్రై పోర్టు

**జనం వెలుగు, మెదక్, ఫిబ్రవరి 4:–** సముద్ర ప్రాంతాల్లో పోర్టులు (ఓడరేవులు) ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ సముద్రం లేని చోట నిర్మించే పోర్టులనే డ్రై పోర్ట్ అంటారు. ఇటీవల దావోస్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. పెట్టుబడులను అట్రాక్ట్ చేసేందుకు తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ పోర్టును మచిలీపట్నం రోడ్డు, రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో డ్రై పోర్ట్ అనేది ఆసక్తికరంగా మారింది. డ్రై పోర్ట్ గురించి డిస్కషన్ మొదలైంది.డ్రై పోర్ట్ అని ఎందుకు అంటారంటే.. ఇది సముద్రానికి దగ్గరగా ఉండదు. అందుకే అలా పిలుస్తారు. డ్రై పోర్టుని మల్టీ మోడల్ లాజిస్టిక్స్ సెంటర్ అని కూడా పిలుస్తారు. దీన్ని రోడ్డు, రైలు మార్గాల ద్వారా పోర్టులకు (ఓడ రేవు) కనెక్షన్ చేస్తారు. ఇక, ఇవి.. ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ లకు ట్రాన్సిట్ హబ్స్ గా (రవాణ కేంద్రంగా) ఉంటాయి.కంటైనర్ యార్డులు, వేర్‌హౌస్‌లు, కార్గో నిర్వహణ సామాగ్రి, ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ క్లియరెన్స్‌కు డ్రై పోర్ట్‌లో అధికార యంత్రాంగం, ఇతర వ్యవస్థ ఉంటుంది. సీ పోర్ట్ తరహాలోనే ఇక్కడా కస్టమ్స్ వ్యవస్థ ఉంటుంది. డ్రై పోర్ట్‌కు కనెక్ట్ చేసిన సీ పోర్ట్ ద్వారా వస్తువులు ఎగుమతి, దిగుమతి చేసుకోవచ్చు. డ్రై పోర్ట్ వల్ల సీ పోర్టులపై భారం తగ్గుతుంది. తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకోసం సంగారెడ్డి జిల్లా వేదిక కానుందని సమాచారం. తూప్రాన్ సమీపంలోని మనోహరాబాద్‌లో డ్రై పోర్ట్ నిర్మించనున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డ్రై పోర్ట్ నిర్మిస్తాయట. ఇందుకోసం 350 ఎకరాల భూసేకరణ జరిగినట్లు సమాచారం.డ్రై పోర్ట్ నిర్మాణానికి మనోహరాబాద్ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణం లేకపోలేదు. మనోహరాబాద్ ప్రాంతం జాతీయ రహదారికి సమీపంలో ఉంటుంది. పైగా.. డ్రై పోర్ట్ ను రోడ్డు, రైలు మార్గం ద్వారా మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించడానికి అనువుగా ఉంటుందట.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదన ఇప్పటిది కాదు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి దీని నిర్మాణం గురించి చర్చ నడుస్తోంది. 2015 జులైలో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డ్రై పోర్ట్ పై ఒక ప్రకటన చేసింది. నల్గొండ జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేసిందట. డ్రై పోర్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి, చైనాకు చెందిన నిర్మాణరంగ సంస్థకు 2015లో ఎంవోయూ కుదిరినట్టు సమాచారం. ఆ తర్వాత 2021 జులైలో నల్గొండ దగ్గర 1400 ఎకరాల్లో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదనకు కేసీఆర్ సర్కార్ ఆమోదం కూడా తెలిపిందట.

### డ్రై పోర్ట్‌తో అనేక ఉపయోగాలు..

డ్రై పోర్ట్ వల్ల ఆర్థికంగా లాభం కార్గో నిర్వహణ, స్టోరేజ్, ప్రాసెసింగ్ స్థానికంగా చేసుకునే వెసులుబాటు మచిలీపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు, దిగుమతులు

## రేపు మహాకుంభమేళాకు ప్రధాని మోదీ



**జనం వెలుగు, ఉత్తరప్రదేశ్:–** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళ జరుగుతున్న విషయం తెలిసిందే. దేశ విదేశాల నుంచి ఎంతో మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొని గంగా, యమునా, సరస్వతీ నదుల త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలను ఆచరిస్తున్నారు. ఈ సందర్భంగా ఈనెల 5వ తేదీన భారత ప్రధాని మోదీ మహాకుంభమేళాను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని రాక కోసం యూపీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి రేపు ఉదయం 10 గంటలకు మహా కుంభమేళాకు చేరుకుంటారు. ఇక్కడి నుండి ఆయన అరయిల్ ఘాట్ నుండి పడవ ద్వారా సంగం వెళ్తారు. ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్‌లో దాదాపు గంటసేపు ఉంటారు. రేపు బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బమ్రౌలి విమానాశ్రయానికి చేరుకుంటారు. –దీని తరువాత, మూడు ఆర్మీ హెలికాప్టర్లు అరయిల్‌లోని డిపిఎస్ గ్రౌండ్‌లోని హెలిప్యాడ్ దిగుతారు. అక్కడి నుండి కారులో విఐపి జెట్టీకి వెళ్తారు అక్కడి నుండి నిషాదరాజ్ సంగమంలో స్నానం చేయడానికి క్రూయిజ్ ద్వారా వెళ్తారు.

## పరిధి దాటేస్తున్న ఎమ్మెల్యేలు...ఎమ్మెల్సీలు

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 4:–** తెలంగాణలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. ఇన్ని రోజులు అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ఆరోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు, దూషణలు జోరుగానే సాగాయి.. ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ పర్వం కొనసాగుతుండగానే అధికార కాంగ్రెస్ పార్టీలో లుక లుకలు మొదలయ్యాయి. కొంతమంత్రి నేతలు అధిష్ఠానానికి కొరకరాని కొయ్యలుగా మారుతున్నారు. మొన్నటివరకు ఒకరిద్దరు సీనియర్లు మాత్రమే సొంత పార్టీ మీద అసహనం వ్యక్తం చేయగా, ఇప్పుడు జూనియర్లు కూడా మొదలుపెట్టేశారు. వాళ్లైనా కొంచెం ఆచీ తూచి మీడియా ముందు మాటలు వదిలేవారు కానీ.. అధిష్ఠానానికి ఏకు మేకై కూర్చున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మాత్రం.. సొంత ప్రభుత్వంపైనే దారుణమైన వ్యాఖ్యలు చేస్తుండటం ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ నేతలు తీన్మార్ మల్లన్నపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ వేదికగా నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లోనే కాదు.. సొంతపార్టీలో అగ్గి రాజేస్తున్నాయి. బీసీ రాగం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం. తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు.చింతపండు నవీన్ కుమార్ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండలో స్వయంగా తాము డబ్బులు పెట్టి.. నవీన్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకున్నామని చెప్పుకొచ్చారు. కావాలనే ఓ వర్గాన్ని నవీన్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్నను వదిలే ప్రసక్తే లేదన్నారు. నవీన్‌పై తప్పకుండా పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.కాగా.. హన్మకొండలో నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న సొంత పార్టీ నేతలపైనే అనుచిత వ్యాఖ్యలు చేయటం అగ్గిరాజేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకుడే ముఖ్యమంత్రి కావటం ఖాయమని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని చెప్పుకొచ్చిన మల్లన్న.. బీసీలు ఆర్థికంగా వెనకబడ్డారని చెప్పటం నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల దగ్గర ఉందని చెప్పుకొచ్చారు.మరోవైపు.. బీసీ వర్గాలు ఏడాదికి రూ.1.20 లక్షల కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ చేస్తుంటే.. ప్రభుత్వం మాత్రం కేవలం రూ.9 వేల కోట్లే కేటాయిస్తుందని తీన్మార్ మల్లన్న అగ్గిమీద గుగ్గిలమయ్యారు. మధ్యలో కొన్ని రాయలేని అనుచితమైన పదాలు కూడా వాడటం గమనార్హం. రాబోయే అన్ని ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. అసలు తీన్మార్ మల్లన్న ఏ పార్టీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయ్యుండి.. సొంత ప్రభుత్వంపై ఓ బహిరంగ సభలో ఇంత దారుణమైన కామెంట్లు చేస్తుంటే.. పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకోదా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. ఆ ప్రశ్నలు సంధిస్తున్న వారితో సొంత పార్టీ నేతలు, శ్రేణులే ఎక్కువగా ఉండటం గమనార్హం.

# మండలి ఎన్నికల్లో రెబల్స్

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 4:–** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వెలువడనుంది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు వెల్లడిస్తారు. దీంతో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అప్రమత్తమయ్యాయి. తెలంగాణలో ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతోపాటు రెండు టీచర్స్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగనున్నాయి. ఈమేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. అదే రోజు నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ స్థానానికి అభ్యర్థిగా అంజిరెడ్డి పోటీ చేయనున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది. ప్రతిపక్ష బీజేపీ మాత్రం అభ్యర్థి ప్రకటనపై తర్జనభర్జన పడుతోంది. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ పోటీ చేస్తారని నిన్నటి వరకు ప్రచారం జరిగింది. కానీ సడెన్‌గా కొత్తపేరు తెరపైకి వచ్చింది.ఎమ్మెల్సీ ఎన్నికల టికెట్ కోసం నరేందర్‌రెడ్డితోపాటు, ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఇద్దరికీ మంచి బలం ఉండడంతో సమాలోచనలు చేసింది. చివరకు నరేందర్‌రెడ్డిని ప్రకటించింది. దీంతో ప్రసన్న హరికృష్ణ బీఆర్ఎస్‌తో టచ్‌లోకి వెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి హరీష్ రావుతో చర్చలు జరిపారు. ప్రసన్న హరికృష్ణ ట్రాక్ రికార్డును అందించింది. దీనిని గులాబీ బాస్ పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు బీఆర్ఎస్‌కు అనుకూలంగా లేవు. ఈ తరుణంలో అభ్యర్థి బలంగా ఉండాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతను రంగంలోకి దింపింది. దీంతో బీఆర్ఎస్ ప్రసన్న హరికృష్ణనే బరిలో దించే అవకాశం ఉంది.ఇక ఎప్పటి నుంచో ఎమ్మెల్సీ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న కరీంనగర్ మాజీ మేయర్ ఆశలు ఆవిరవుతున్నాయి. గతంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టికెట్ ఆశించారు. కానీ ఆయనకు టికెట్ రాకపోవడంతో రెబల్‌గా పోటీ చేశారు. తాజాగా మరోసాని నిరాశే మిగిలేలా ఉంది. దీంతో మరోమారు రెబల్‌గా బరిలో దిగాలని భావిస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయని, ఎమ్మెల్సీ టికెట్ వస్తుందని రవీందర్‌సింగ్ నాలుగు నెలలుగా విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. అనూహ్యంగా ఇప్పుడు ప్రసన్న హరికృష్ణ తెరపైకి వచ్చారు. దీంతో అధిష్టానం హరికృష్ణవైపే మొగ్గు చూపుతుందని తెలుస్తోంది. దీంతో రవీందర్‌సింగ్ ఆశలు ఆవిరయ్యాయి. దీనిని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. అధిష్టానం తీరుపై ఆగ్రహంగా ఉన్నారు. రెబల్‌గా నిలిచి సత్తా చాటాలని భావిస్తున్నారు.

# సంజయ్ వైపే మొగ్గు...



**జనం వెలుగు, కరీంనగర్, ఫిబ్రవరి 4:–** తెలంగాణలో బీజేపీకి పూర్తి సారథి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. 2023 ఎన్నికలకు ముందు బీజేపీ బండి సంజయ్ పదవీకాలం పూర్తి కావడంతో ఆయనను తప్పించి తాత్కాలిక అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నియమించింది. ఆయన సారథ్యంలోనే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసింది. అయితే ఆశించిన ఫలితాలు రాలేదు. 2020 నుంచి 2023 వరకు అధ్యక్షుడిగా ఉన్న సంజయ్ నేతృత్వంలో పార్టీ గణనీయంగా పుంజుకుంది. పట్టణాలకే పరిమితమైన బీజేపీని సంజయ్ తన పాదయాత్రల ద్వారా గ్రామస్థాయికి తీసుకెళ్లారు. ఉద్యమాలతో ఊపు తెచ్చారు. 2023 ఎన్నికల్లో సంజయ్ సారథ్యంలోనే బీజేపీ పోటీ చేస్తుందని అధిష్టానం మొదట ప్రకటించింది. అయితే కొంత మంది నేతల ఒత్తిడికి తలొగ్గిన అధిష్టానం పదవీ కాలం ముగిసిన మూడు నెలల తర్వాత సంజయ్‌ను తప్పించింది. ఆయన స్థానంలో కిషన్‌రెడ్డిని తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించింది. ఆ తర్వాత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు రావడంతో అధ్యక్షుడి ఎన్నిక వాయిదా పడింది. ఇప్పుడు అన్ని ఎన్నికలు పూర్తి కావడంతో నూతన అధ్యక్షుడి నియామకంపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. కొత్త కమల దళపతి ఎవరు అన్న సస్పెన్స్ పార్టీలో కొనసాగుతోంది. 2029లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ ఉంది. ఆమేకు కొత్త అధ్యక్షుడి నియామకం కూడా ఉంటుందన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు నియమించే అధ్యక్షుడు 2029 ఎన్నికల వరకు ఉంటారని తాత్కాలిక అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీనీ అగ్రెసివ్‌గా జనాల్లోకి తీసుకెళ్లేనాయకుడి కోసం అధిష్టానం చూస్తోంది. తమ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసే నేత కావాలని హైకమాండ్ కోరుకుంటోంది.ఇక బీజేపీ కొత్త అధ్యక్షుడిగా మరోమారు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన అయితేనే పార్టీని అగ్రెసివ్‌గా ప్రజల్లోకి తీసుకెళ్తారని, పార్టీ భావజాలాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారని అంచనా వేస్తోంది. సంజయ్ అధ్యక్షుడు అయ్యాక పార్టీకి మంచి క్రేజ్ వచ్చింది. దీంతో తెలంగాణలో ఇప్పుడు బండి సంజయ్‌కి ముందు.. సంజయ్ తర్వాత అన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ మరోసారి సంజయ్‌కే తెలంగాణ బీజేపీ పగ్గాలు అప్పగించాలన్న ఆలోచనలో ఉంది. కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించిన తర్వాత తెలంగాణలో బీజేపీ మళ్లీ డీలా పడింది. ఈ నేపథ్యంలో గతంలో బీఆర్ఎస్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయం అన్న స్థాయికి పార్టీని తీసుకెళ్లిన సంజయ్‌ని మరోసారి అధ్యక్షుడిగా నియమిస్తే.. కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా పార్టీకి ఊపు తెస్తాడన్న ఆలోచనలో ఉంది. తనదైన దూకుడుతో క్యాడర్‌లోనూ ఉత్సాహం వస్తుందని కమలం పెద్దలు భావిస్తున్నారు.ఇక సంజయ్‌కు బీసీల్లో మంచి గుర్తింపు ఉంది. తెలంగాణలో బీసీల్లో ఎక్కువ జానాభా ఉండే మున్నూరు కాపు సామాజికివర్గానికి చెందిన నేత సంజయ్. ఇప్పుడు తెలంగాణలో బీసీలు ఎక్కువగా ఉన్నారు. తాజా గణన ప్రకారం 46.65 శాతం బీసీలు ఉన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ పగ్గాలు బీసీకే ఇవ్వడం సరైనదని కమలనాథులు ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడు కేంద్ర రాజకీయాలకే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో సంజయ్‌కే చాన్స్ ఎక్కువగా ఉందన్న చర్చ జరుగుతోంది.

# బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

## బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత



**జనం వెలుగు, ఆర్మూర్:–** త్వరలో జరుగబోయే స్థానిక సంస్థాగత ఎన్నికలలో బిసిల రిజర్వేషన్లపై కాంగ్రెసు ప్రభుత్వం స్పష్టతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం శాసన మండలిలో జరిగిన చర్చలో పాల్గొని ఆమె మాట్లాడారు. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుందని ఆమె ప్రశ్నించారు. కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని అందరూ భావించారని, కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేఖరుల సమావేశంలో చెప్పిన విషయాలనే ప్రకటన రూపంలో కౌన్సిల్లో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలని ఆమె విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బిసిలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బిసిలను, బిసి ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని అనుమానాలు కలు గుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ఆమె ప్రతిపాదించారు. ఇంత వరకు ఖచ్చితమైన డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని, 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయని అంతర్జాతీయం గా, దేశీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరు గుతుందన్నది అంచనా అని, ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలని ఆమె అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా తగ్గి నట్లు కనిపిస్తుందని, అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుందని ఆమె ప్రశ్నించారు. కుల గణన సర్వే చేయడానికి తమ ఇళ్లకు ఎన్యుమ రేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి ఆమె తీసుకొచ్చారు. కాగా మరోసారి వారి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో స్పష్టత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బిగ్ షాక్

## పార్టీ మారిన పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు

**జనం వెలుగు, హైదరాబాద్ ఫిబ్రవరి 4:–** కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బిగ్ షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో మంగళవారం శాసనసభ కార్యదర్శి పార్టీ మారిన పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని అసెంబ్లీ సెక్రెటరీ నోటీసులో పేర్కొన్నారు. అయితే, వివరణ ఇచ్చేందుకు తమకు కొంత సమయం కావాలని ఎమ్మెల్యేలు కోరినట్లు సమాచారం.కాగా, 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావు, సంజయ్ కుమార్, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీలు ..కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే.

# దేశ ప్రజలందరికి ఆమోదయోగ్యంగా మోడి పాలన

## ఆర్మూర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు మందుల బాలు



**జనం వెలుగు, ఆర్మూర్:–** దేశంలోని వివిధ బీద, మధ్య తరగతి కుటుంబ ప్రజలందరికి అమోద యోగ్యంగా దేశ ప్రధాని నరేంద్ర మోడి సుపరిపాలనను అందిస్తున్నాడని ఆర్మూర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు మందుల బాలు అన్నాడు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోడి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కార్యకర్తలను, ప్రజలను ద్దేశించి ఆయన ప్రసంగించాడు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సకల జనులకు ఆమోదయోగ్యంగా కేంద్ర బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన తెలిపాడు. గత 11 సంవత్సరాలుగా దేశ ప్రధాని మోడి దేశంలోని రైతులకు, భారీ పరిశ్రమల పెట్టుబడిదారులకు చిన్న,మధ్య తరగతి పెట్టుబడి దారులకు, వ్యాపారులకు ప్రభుత్వ, ప్రై వేటు ఉద్యోగస్థులకు మేలు జరిగేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశ పెట్టిన బడ్జెటు ఉందని ఆయన అన్నాడు. ప్రపంచ దేశాలలో ఆర్థికంగా భారత దేశం ఎంతో బల పడుతోందని ప్రపంచ దేశాలన్ని గుర్తిస్తున్నా కాంగ్రెసు నాయకులు సిగ్గు లేకుండా బిజెపి పాలనను విమర్శిస్తున్నారని ఆయన చెప్పాడు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ స్థులకు వ్యాపారులకు సుమారు 13 లక్షల రూపాయల ఇన్కాంటెక్స్ ను రద్దు చేసిన విషయం కాంగ్రెసు నాయకులకు తెలియదా అని ఆయన ప్రశ్నించాడు. రైతు సంక్షేమం కోసం 3 లక్షలున్న కిసాన్ క్రెడిట్ కార్డును 5 లక్షలకు పెంచడం జరిగిందని ఆయన తెలిపాడు. పరిశ్రమలు స్థాపిస్తున్నటువంటి స్టాటప్ కంపెనీలకు ఒక కోటి నుండి 2 కోట్ల రూపాయల వరకు రుణాలను పొందే అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలిపాడు.కరోన కష్టకాలంలో ప్రపంచ దేశాలన్ని ఆర్థికంగా కుదేలై పోతే కేవలం భారత దేశం మాత్రమే ఆర్థికంగా బలంగా తయారైందని ప్రధాని మోడి వలననే ఆయన ఉద్బోధించాడు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజి మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, బిజెపి నాయకులు యామాద్రి భాస్కర్, నూతుల శ్రీనివాస్ రెడ్డి,ఆకుల శీను, జెస్సు అనిల్, కలిగోట గంగాధర్, బ్యావత్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు అన్యాయం చేసే ఆలోచనలో కాంగ్రెసు

## బిసిల కోసం మరో ఉద్యమం

## మాజి మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**జనం వెలుగు, ఆర్మూర్:–** తెలంగాణాలో బిసిలకు అన్యాయం చేసే ఆలోచనలో కాంగ్రెసు ప్రభుత్వం ఉందని మాజి మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించాడు. రాష్ట్ర అసెంబ్లీలో జిరో పాయింట్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. ఉమ్మడి ఆంధ్రాలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై ఉద్యమించిన తర హాలోనే తెలంగాణాలోనే బిసిల కోసం మరో ఉద్యమాన్ని కేసిఆర్ నాయకత్వంలో కొనసాగుతోందని ఆయన అన్నాడు. గతంలోఎన్నడూ లేని విధంగా శాసన సభ ప్రారంభమై వాయిదా పడిందని ఉమ్మడి ఎపి చరిత్రలో కూడా ఇలా జరగ లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు. శాసన సభ బిజినెస్ గురించి ఒక్క మాట కూడా చెప్ప కుండా వాయిదా వేయడం వలన ఇటు తెలంగాణ రాష్ట్ర పరువు, అటు శాసన సభ పరువు పోయిందని ఆయన విమర్శించాడు. కేబినెట్ మీటింగ్ పూర్తి కాకుండానే శాసన సభను వాయిదా వేస్తారా? కేబినెట్ మీటింగ్, శాసన సభ సమా వేశాల షెడ్యూల్ ముందే ఖరారు చేశారని మళ్ళీ మార్పులు ఎందుకు చేశారని ఒక్క నిమిషంలోనే సభను వాయిదా వేసుకోవడాన్ని బిఆర్ఎస్ఎల్పీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన అన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఇచ్చే గౌరవం ఇదేనా? బిసిల కులగణనపై చర్చ అని వాయిదా వేస్తారా? కేబినెట్ ముందు పెట్టకుండానే వాయిదా వేయడం సరికాదని ఆయన అన్నాడు.

# భీంగల్ నూతన మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**జనం వెలుగు, భీంగల్:–** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భీంగల్ మున్సిపాలిటీ కమిషనర్ గోపు గంగాధర్ ను భీంగల్ సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు నీలం రవి శాలువాతో సన్మానం చేశారు. పట్టణ అభివృద్ధిలో తన వంతు సహకారం అభివృద్ధి కమిటీ అందిస్తానని కమిషనర్ అన్నారు. పట్టణంలో దోమల బెడద అధికంగా ఉన్నందున వాటి నివారణకు తగు చర్యలు చేపట్టాలని కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు నీలం రవి, ఉపాధ్యక్షుడు బర్ల గంగా మోహన్, క్యాషియర్ కాపు కుమ్మరి హరీష్, రైటర్ పర్స నవీన్, కమిటీ సభ్యులు కర్నే మహేందర్, బైండ్ల మహేష్, తోపారం సురేందర్ పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

## బాల్కొండ మాజి ఎంఎల్ఏ ఈరవత్రి అనిల్



**జనం వెలుగు, బాల్కొండ:–** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయిలో తెలంగాణ కార్మికులు గల్ఫ్ లో ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు బాల్కొండ మాజి ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ తెలిపాడు. దుబాయిలోని ప్రముఖ లీగల్ కన్సల్టింగ్ సంస్థ మహ్మద్ సల్మాన్ అండ్ లీగల్ కన్సల్టెంట్స్ సంస్థను మంగళవారం ఆయన సందర్శించాడు. అరబ్ అడ్వకేట్ సాద్ మహ్మద్ అల్ మర్జూఖి, భారతీయ న్యాయ వాదులు బిందు ఎస్ చెట్టూర్, అశ్విన్ చతుర్వేదిలతో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వాటి పరిష్కారాలను ఆయన చర్చించారు. ఈ సమావేశంలో నంగి దేవేందర్ రెడ్డి, మంద భీంరెడ్డి, సుతారి సత్యం, పబ్బ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.